నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18 వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,19 డిసెంబర్ 2024

ఐ.పోలవరం శ్రీవారి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం మండలం ఐ.పోలవరంలోని తిరుమల తిరుపతి దేవస్థానముల వారిచే నిర్మించి నిర్వహించబడుతున్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం, గోవిందగిరిపై ధనుర్మాసం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉదయం 6:00 జరగాల్సిన సుప్రభాత సేవలకు బదులుగా గోదాదేవిచే స్తుతింపబడిన మేలుకొలుపు పాశురములతో ఉ.5:30గం.లకు స్వామివారిని మేలు కొలిపి, విశేషార్చన చేసి ధనుర్మాస ప్రత్యేక గంటలో భాగంగా బెల్లం దోశలు, వెన్ పొంగలి, శీరా ప్రసాదములను స్వామికి నివేదిస్తారు. ఆ తరువాత రోజు ఒకటి చొప్పున 30 రోజులు 30 పాశురములను అనుసంధానం చేస్తూ స్వామివారికి సేవా కాలమును చేసి విశేష హారతిని సమర్పిస్తారు. శ్రీవారికి జరుపబడే పూజలు, సేవా, కైంకర్యాలు అన్ని కార్యక్రమాలు యదావిధిగా ఉంటాయి. 2025 జనవరి నెలలో వచ్చు వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెల్లవారుజామున ఉ.4:00 గం.లకు కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. స్వామివారికి పూజా కైంకర్యాలు, భక్తులకు ఉత్తర ద్వారం దర్శనంతో స్వామివారు దర్శనమిస్తారని ఆలయ అధికారులు, అర్చకులు, పండితులు తెలియచేసారు. రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని గిరిజన గ్రామాలకు చెందిన భక్తులు ప్రత్యేక సేవల్లో పాల్గొని, స్వామివారిని దర్శించుకోవాలని గోవిందగిరి శ్రీవారి సేవక బృందం తరపున నల్లమిల్లి వేంకట రామారెడ్డి విజ్ఞప్తి చేశారు.

నగరపాలక సంస్థ పరిధిలో సమగ్ర అభివృద్ధికి డిపిఆర్ సిద్ధం చేయ్యాలి

- వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కేటాయింపులు జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది
- గాడి తప్పిన ఆర్థిక, పరిపాలన వ్యవస్థను గాడిలోకి తీసుకుని వస్తాం
- ఎడీబి నిధులు, అమృత్ 2.0 నిధుల కేటాయింపు విషయంలో సానుకూలత వ్యక్తం చేశారు
- ఫిబ్రవరి 2025 నాటికి పనులను ప్రారంభించి, రానున్న రెండేళ్ళలో పూర్తి చేస్తాం
- చెత్త నుంచి సంపద సృష్టి, డంపింగ్ యార్డ్ లేని నగరాల అభివృద్ధి కోసం అడుగులు
- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ

ఉమ్మడిగోదారిజిల్లాల సూర్యబ్యూరో : ఆదాయం లేకుండా నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు స్వీయ ఆర్థిక అభివృద్ధి సాధ్యం కాదన్నది వాస్తవం అనిఆమేరకు వాస్తవికతను అనుసరించి చర్యలు తీసుకోవాలని ఎవ్వరినీ ఇబ్బందులకు గురిచేయవద్దని రాష్ట్రపురపాలక& పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణపేర్కొన్నారు.బుధవారంస్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆర్ఎమ్‌సికి చెందిన కార్యాచరణ ప్రణాళిక, 2027 గోదావరీ పుష్కరాలు నేపథ్యంలో రూపొందించిన ముందస్తు ప్రతిపాదనలపై కలెక్టరు పి.ప్రశాంతి,రుడాఛైర్మన్,స్థానిక శాసనసభ్యులు, మునిసిపల్ కమిషనర్‌లతో సమక్షంలో సమీక్షనిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ, నగరపాలక సంస్థ పరిధిలో ప్రతిపాదించిన పనులు, ఇంకా చేపట్టవలసిన పనులు, త్రాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థ, పన్నుల వసూళ్ల పురోగతి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. వాటినీ ఆర్థికంగా బలోపేతం చేయడానికి గతంలో పన్నులు వెయ్యని ఆస్తులకు పన్నులు వెయ్యడం, అదనపు నిర్మాణాలు చేపట్టిన వాటికీ పన్నులు విధించడం ద్వారా అన్నారు. గతంలో పన్నులు వెయ్యనవి, పన్నులు వసూలు కానీ వాటిపై దృష్టి పెట్టాలని, గతంలో టిడిపి హయంలో వాటిపై దృష్టి పెట్టడం వల్ల పన్నులు పెంచడంజరగలేదని మంత్రి పేర్కొన్నారు. నగరపాలక సంస్థకు ఆదాయం సమకూర్చే వాటిపై నివేదిక అంద చెయ్యడం జరిగింది. మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ వివరిస్తూ, మునిసిపల్ షాప్స్‌లో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారుకొందరు సబ్‌లేజ్‌కి ఇవ్వడం జరిగిందని, వాటికీ సంబంధించి ఆక్షన్ వేయనున్నట్లు తెలిపారు. మురుగు డిసిల్టేషన్ పనులు యాంత్రీకరణ, మన్యువల్ గా సమాంతరంగా నిర్వహిస్తూ తెలిపారు. సఫాయి కర్మచారి పథకం కింద వాహనాలు సమకూర్చాలని, అందుకు సంబంధించిన లబ్దిదారులను గుర్తిస్తామన్నారు. అదే సమయంలో రానున్న 2027 గోదావరీ పుష్కరాలు నేపథ్యంలో రాజమహేంద్రవరం, కొవ్వూరు డివిజన్ పరిధిలో ప్రతిపాదించిన పనులుపై సమగ్రంగాచర్చించడం జరిగిందన్నారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం సమగ్రప్రణాళికను రూపొందించి నట్లు తెలిపారు. ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంకు ద్వారా గతంలో ప్రతిపాదించిన పనులను ఫిబ్రవరి నెలలో పునర్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. 70 శాతం ఏడీబి ఋణం, మిగిలిన 30 శాతం ప్రభుత్వ గ్రాంటు విడుదల చెయ్యడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా 70 శాతం నిధుల కేటాయింపు కోసం ముఖ్యమంత్రి చొరవ తీసుకుని ఏడీబీ బ్యాంకు ముందుగా నిధుల విడుదల చెయ్యాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. రానున్న 18 నెలల్లో ఆయా పనులు పూర్తి చెయ్యడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో త్రాగునీటి కొరకు అమృత్ 2.0 పథకం కింద రూ.8400 కోట్ల కేంద్రం గ్రాంటూ ఉండగా, ఇందులో కేంద్రం36.70శాతం గ్రాంటు ఇస్తున్నట్లు, మిగిలిన మొత్తాన్ని స్థానిక సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం, 15 వ ఫైనాన్స్ నిధులను అనుసందానం చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల్లో త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, రహదారి పనులను చేపట్టడం ద్వారా 80 శాతం పైగా పనులను రానున్న రెండో ఏళ్ళల్లో పూర్తి చేసి, గోదావరీ పుష్కరాలు నాటికి నగరాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో ఇష్టానుసారం పన్నులు వెయ్యడం జరిగిందని, నిధులను ఆర్థిక క్రమ శిక్షణ లేకుండా ఖర్చు చేశారన్నారు.గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను, పరిపాలనను గాడిలోకి తీసుకుని రావడం జరుగుతుందని తెలిపారు. ప్రతిఒక్కరికి 130 లీటర్లు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆర్థికంగా బలోపేతం చేయడానికిఅదనపు పన్నులు వెయ్యడం జరగదని, అసెస్మెంట్ చెయడం, నగరపాలక సంస్థ పరిధిలో రు.79 కోట్ల బకాయిలు వసూళ్ళకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2027 గోదావరీ పుష్కరాలు నేపథ్యంలో ప్రతిపాదనలు సిద్ధం చేశారని, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థపరిధిలో రు.1587.80 కోట్లతో, కొవ్వూరు డివిజన్ పరిధిలో రూ.280.90 కోట్లతో ప్రతిపాదనలను సిద్ధం చేశారని, ముఖ్యమంత్రి సమక్షంలో చర్చించనున్నట్లు తెలియ చేశారు. మరో 15 రోజుల్లో జిల్లాకి చెందిన అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. 2014లో నిర్వహించిన పుష్కరాల సమయంలో పురపాలక మంత్రిగా ఉండి, 2 వేల కోట్ల రూపాయలతో నాలుగు మాసాల్లో అభివృద్ధి పనులు చేపట్టి, పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు మూడు సంవత్సరాల ముందు నుంచే ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులు డ్రైయిన్స్, అంతర్గత రహదారులు, త్రాగునీరు, మురుగునీరు, వర్షపు నీరు పారుదల వంటి అంశాలపై స్థానిక ప్రజా ప్రతినిధులు సమక్షంలో సంబంధితశాఖల వారి సమీక్షించి డిపిఆర్ సిద్ధం చేయడం జరుగుతుందన్నారు.ప్రజలపైభారం పడకూడదని లక్ష్యంతో 2014-19 మధ్యకాలంలో ఒక్క పైసా కూడా టాక్స్ రూపంలో పెంచలేదన్నారు. పురపాలక సంఘాలకు రు. 1500 కోట్ల రూపాయలు టాక్స్ రూపంలో వస్తుందని, అండర్ అసైన్మెంట్, అసైన్మెంట్ కానివి, వాటర్ టాక్స్ సంబంధిత వసూలు కానీ పన్నులు ప్రజలు, సంస్థలు చెల్లించడం ద్వారా రు.750కోట్లఆదాయం పెరగటంతో పాటు మొత్తం రు.2100 కోట్లు ఆదాయం సమకూరిందన్నారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో రు.79 కోట్ల బకాయిలు వసూలు చెయ్యాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందులో ప్రైవేటుగా 40 కోట్లు బకాయిలు ఉన్నాయని, ఇప్పటివరకు 9 కోట్లు వసూళ్ళు చేశారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల బకాయిలు వసూలు చేసే క్రమంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు.పురపాలక సంఘాల అభివృద్ధి లక్ష్యంగా పక్కా ప్రణాళికతో వెళుతున్నామని మంత్రి నారాయణ తెలియ చేశారు. చెత్త నుండి సంపద విద్యుత్ ఉత్పాదక దిశగా రాజమహేంద్రవరం, కాకినాడ మధ్య ఒక ప్రాజెక్ట్ ప్రతిపాదించనున్నట్లు తెలిపారు. అదే విధంగా కడప, అనంతపురం మధ్య ఒక్క ప్రాజెక్టును ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టామన్నారు. నెల్లూరు.. గూడూరు మధ్య ఏర్పాటు చేసే వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌కు 15 రోజుల్లో టెండర్లు కూడా పిలుస్తున్నట్లుమంత్రి చెప్పారు.ఇప్పటికే గుంటూరు, మంగళగిరి,విశాఖపట్నంవంటి నగరాల్లో వేస్ట్ ఎనర్జీప్రాజెక్టులను సమర్థవంతంగా అమలు జరుగుతున్నట్లు తెలిపారు. పురపాలక సంఘాల ద్వారా రాష్ట్రంలో ప్రతిరోజు 7వేల టన్నుల చెత్తను సేకరిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పురపాలక సంఘాలకు ఇవ్వాల్సిన రు.3,200కోట్లరూపాయల నిధులు ఇవ్వకుండా నిలుపుదల చేయటంతో అవి అభివృద్ధి కుంటుపడిందన్నారు.

విలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ, రానున్న జూన్, జూలై మాసాల్లో పురపాలక సంఘాలకు ఎన్నికలు నిర్వహించే దిశగా చర్యలు చేపడతామన్నారు. ఈప్రక్రియపై ఇప్పటికే సంబంధిత అధికారులతో పలు సమీక్షలు నిర్వహించామన్నారు. రానున్న మూడు సంవత్సరాల్లో రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి పనులను పూర్తి చేస్తాం అని స్పష్టం చేశారు. అమరావతి లో రు. 45 వేల కోట్ల చేపట్టనున్న ఐదు ఐకానిక్ టవర్స్ నిర్మాణానికి గాను టెండర్ల ప్రక్రియనులో త్వరలో ప్రారంభించి సాధ్యమైనంత త్వరగా పూర్తిచెయ్యడం జరుగుతుందన్నారు.

జిల్లా కలెక్టర్, ఆర్ఎంసి ప్రత్యేక అధికారి పి.ప్రశాంతి గోదావరీ పుష్కరాలు, నగరంలో రహదారుల అభివృద్ధి, మురుగు నీరు, వ్యర్థాల నుంచి ఆదాయ వనరులు అంశాలపై వివరించగా,నగరపాలక సంస్థ కమిషనర్ కేతన గార్గ్, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రతిపాదించిన పనులను వివరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఆర్ఎంసి ప్రత్యేక అధికారి పి ప్రశాంతి, నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ ఎస్ వెంకటరమణచౌదరి, ఆర్ ఎమ్ సి అధికారులు, రుడా,ఇతర సమన్వయ అధికారులు పాల్గొన్నారు.

భారత్ గౌరవ్ అవార్డు అందుకున్న కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

కాకినాడ,మేజర్‌న్యూస్: కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్‌కు మరో ఆరుదైన గౌరవం దక్కింది. చిన్న వయసు ఎంపీగా, కాకినాడ జిల్లా అభివృద్ధిపై తనదైన మార్క్ చూపిస్తున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఇటీవల న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పాల్గొన్న తొలి ఎంపీగా చరిత్ర సృష్టించగా తాజాగా ప్రతిష్టాత్మక భారత్ గౌరవ్ అవార్డును అందుకున్నారు. పిన్న వయసులోనే వ్యాపారవేత్తగా రాణించి ఎంతోమంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సేవలను గుర్తించిన భారత్ గౌరవ్ అవార్డు ఫౌండేషన్ నిర్వాహకులు భారత్ గౌరవ్ అవార్డును అందజేశారు. బుధవారం న్యూఢిల్లీలో ఒక ప్రైవేట్ హోటల్లో జరిగిన కార్యక్రమంలో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి చేతుల మీదుగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఈ అవార్డును అందుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ కేటగిరీల్లో 5 మంది ఎంపీలకు ఈ అవార్డును ప్రధానం చేయగా అందులో కాకినాడ ఎంపీకి స్థానం దక్కడం గమనార్హం. ఈ సందర్భంగా కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ భారత్ గౌరవ్ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని, ఈ అవార్డు తనపై మరింత బాధ్యత పెంచిందన్నారు. వ్యాపారవేత్తగా రాణిస్తున్న తనను గుర్తించి రాజకీయంగా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. భారత్ గౌరవ్ అవార్డు అందుకున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌ను కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా అభినందించారు.

అక్రమ భూ కబ్జాలు, కట్టడాలను ఉపేక్షించం

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : అమలాపురం పట్టణ పరిధిలో కొంతమంది రాజకీయ ప్రతినిధులుగా చెలామణి అవుతూ ప్రభుత్వ స్థలాలను సైతం కబ్జాలు చేసి లేఅవుట్లు, భవనాలు నిర్మిస్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారని, వాటిని ఉపేక్షించేది లేదని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరించారు. బుధవారం అమలాపురంలోని కాపు కళ్యాణ మండపంలో జరిగిన అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్‌గా అల్లాడి స్వామి నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొని మాట్లాడారు. అమలాపురం బైపాస్ రోడ్డు సమీపంలో ఉన్న కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కొంతమంది ఆక్రమించుకుని లేఅవుట్లు వేస్తున్నారని వాటిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయం స్థానిక శాసనసభ్యులు దృష్టిలో కూడా ఉందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్చార్జి మంత్రిగా, రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు, సీనియర్ నాయకులు కింజరపు అచ్చం నాయుడును సీఎం చంద్రబాబు నాయుడు నియమించడం శుభ పరిణామం అన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కింజరపు అచ్చం నాయుడు జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండిపోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అల్లాడి స్వామి నాయుడుని అభినందించారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన శాసనసభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెద్దాపురం పోలీస్ స్టేషన్ పరిశీలించిన డిఎస్‌పి శ్రీహరిరాజు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పోలీస్‌స్టేషన్‌ను బుధవారం పెద్దాపురం డిఎస్‌పి డి.శ్రీహరిరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు, రానున్న క్రిస్మస్, నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఆయన సూచించారు. అలాగే సైబర్ నేరాల పట్ల పోలీస్ సిబ్బంది ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఆయన వెంట పెద్దాపురం ఎస్సై వి.మౌనిక, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రెండవ రోజు కొనసాగిన శిక్షణా తరగతులు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రెండవ రోజుసర్పంచ్‌లకు, సచివాలయ సిబ్బందికి ఎంపిడిఓ డి.శ్రీలలిత అధ్యక్షతన శిక్షణా తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా ఎంపిడిఓ తెలుపుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రణాళికను చేపట్టినట్లు ఎంపిడిఓ తెలిపారు. క్షేత్ర స్థాయి నుంచి విద్య, వైద్యం, పారిశుద్యం, బాల్య వివాహాల నిషేధం వంటి ప్రధాన అంశాలపై ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని, ఆమె తెలిపారు. దీనిలో భాగంగా మాస్టర్ ట్రైనీలు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025-26 కార్యాచరణ ప్రణాళిక, సుస్థిరమైన అభివృద్ధి, స్థిరమైన లక్ష్యాలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఇఓ & పిఆర్‌డి రమణ, ప్రభుత్వ వైద్యులు డా.చంద్రకిరణ్‌బాబు, పశు వైద్యురాలు మస్తాన్ బీ, పంచాయతీ కార్యదర్శులు నక్కా సత్యనారాయణమూర్తి, త్సలికి దొరబాబు, శ్యామలదేవి, ఫణికుమార్, బషీర్, శ్రీనివాసరావు, సుభాని, డిజిటల్ అసిస్టెంట్‌లు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ దాడులలో 800 లీ.బెల్లపు ఊట ధ్వంసం

- 15 నాటు సారాయి స్వాధీనం

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో పెద్దాపురం సర్కిల్ పరిధిలోని పెద్దాపురంమండలంలోని కాంద్రకోట గ్రామంలో సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 800 లీ. బెల్లపు ఊట ధ్వంసం చేయడం జరిగిందని, అలాగే ఆనూరు గ్రామంలో సారాయి అమ్ముతున్న ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసి, అతని వద్ద నుండి 15లీ. నాటు సారాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నట్లు సిఐ తెలిపారు.

స్వామి వారి రజత అలంకరణకు శ్రీలక్ష్మీనారాయణ శేషశయన వెండి మూర్తిని అందజేసిన పులవర్తి సీతారామమూర్తి దంపతులు

కాకినాడ,మేజర్‌న్యూస్ : శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి వారి రజత అలంకరణలో భాగంగా పులవర్తి సీతారామమూర్తి దంపతులు వారి కుటుంబ సభ్యులు 4 లక్షల రూపాయల విలువ గల శ్రీలక్ష్మీనారాయణ శేషశయన వెండి మూర్తిని ఆలయానికి అందజేసారు. కాకినాడ దేవాలయం వీధిలో వేంచేసి యున్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని తెల్లవారుజాము నుండి శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, శ్రీ గోదాదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా తిరుప్పావై పాశురాలు ప్రవచనాలు చేసారు. పెద్దసంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు. అందులో భాగంగా పులవర్తి కుమారుడు పులవర్తి సీతారామమూర్తి దంపతులు 4లక్షల రూపాయల విలువగల శ్రీలక్ష్మీనారాయణ శేష పానుపు విగ్రహాన్ని ఆలయ కార్యదర్శి రాజేశ్వరరావు, ఉత్సవ కమిటి చైర్మన్ వెత్సా మురళీకి పులవర్తి సీతారామ మూర్తి దంపతులు కుటుంబసభ్యులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు టిడిపి నాయకులు బచ్చు శేఖర్, 30వ వార్డు ఇన్చార్జ్ అద్దేపల్లి గంగరాజు, దంగేటి సతీష్, శ్రీనివాస్ ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి చర్యలు

- ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం

రంపచోడవరం,మేజర్‌న్యూస్ : మైదాన ప్రాంతాలు, సబ్ ప్లాన్ ఏరియాలో ఉన్న గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, వెలుగు ఏపిడి, డిపిఎంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని గిరిజనులు అభివృద్ధి చెందే విధంగా వందన్ వికాస కేంద్రాల ద్వారా అభివృద్ధి చేయుటకు ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పివో సింహాచలం మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని మైదాన ప్రాంతంలో గిరిజనులు, సబ్ ప్లాన్ ఏరియాలో గిరిజనులను ఆర్థికంగా అభివృద్ధి చేసే విధంగా మైదాన ప్రాంతంలో ఉన్న అన్ని గిరిజనతెగలకు సంబంధించిన ఆధార్ కార్డులతో సహా జాబితా తయారుచేసి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మైదాన ప్రాంతంలో ఉన్న గిరిజనులు ప్రస్తుతం ఏ పనులు చేసుకుంటున్నది ఆరా తీశారు. మైదాన ప్రాంతంలో ఉన్న గిరిజనులు వందన్ వికాస కేంద్రాల ద్వారా మినీ పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సాహం అందించి, గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు మైదాన ప్రాంతంలో ఉన్న సబ్ ప్లాన్ గిరిజనులు జీడి పిక్కల ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఎంతమంది ఎరుకల, చెంచులు, యానాద కులాలకు సంబంధించిన గిరిజనులు ఉన్నది మండలాల వారీగా ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. మైదాన ప్రాంతంలో ఉన్న గిరిజనులకు ఐటీడీఏ ద్వారా అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వందన్ వికాస కేంద్రాల ద్వారా 300 మందిని ఒక గ్రూపుగా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మైదాన ప్రాంతంలోని గిరిజనులు అభివృద్ధి చెందే విధంగా వెలుగు డిపిఎం పరమేశ్వరరావును నోడల్ అధికారిగా నియమించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి, వెలుగు ఏపీడి డేగలయ్య, సహాయ గిరిజన సంక్షేమశాఖ అధికారులు రామతులసి, కృష్ణమోహన్, నాగజ్యోతి, డిపిఎం అపర్ణ, వెలుగు యాంకర్ పర్సన్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ రివెన్యూ సదస్సుల ద్వారా సమస్యల పరిష్కారం - తహసిల్దార్ సత్యనారాయణ

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : గ్రామాలలో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సుల ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని తహసిల్దార్ అల్లు సత్యనారాయణ అన్నారు.మండలంలోని అమీనాబాద్ గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు ఆయన హాజరయ్యారు. ప్రజలు రెవెన్యూ సదస్సులు ద్వారా తమ సమస్యలువిన్న వించుకోవాలని తాహసీల్దార్ సత్యనారాయణ అన్నారు. మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వోగిపాలెం నుండి 7,వోకుర్తి నుండి 17 దరఖాస్తులు,అనంతగిరి నుండి 6, ముంజవరప్పాడు నుండి తొమ్మిది దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. బుధవారం కరుదేవపాలెం, కొండలింగంపర్తి గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులోమండల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎన్ చెల్లయ్యమ్మ పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ముటేషన్ చెయ్యాలని 10 దరఖాస్తులు, ఈ పాస్ బుక్ నిమిత్తం రెండు దరఖాస్తులు వచ్చినట్లు ఆర్ ఐ చెల్లయ్యమ్మ తెలిపారు. సర్పంచ్లు కించు వెంకటలక్ష్మి,కొండ్ల సూరి

ఇసుక రీచ్‌లో ఉపాధి కల్పించాలంటూ నిరసన

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ఆత్రేయపురం ఇసుక రీచ్‌లో బుధవారం కూలీలు ఉపాధి కల్పించక పోవడంపై స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఎవరూ పట్టించుకోవటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు కలగజేసుకుని ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యను తాసిల్దార్ టి.రాజేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. దీంతో ఆందోళన విరమించారు.

వెంకన్న సన్నిధిలో పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ప్రత్యేక పూజలు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారిని బుధవారం తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు లు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక భావనతో మెలిగితే మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఆలయంలో పనిచేసే ప్రతి ఒక్కరు నిస్వార్థంతో సేవలు అందిస్తే ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఆలయానికి రోజురోజుకు భక్తుల ఆదరణ అంతకంతకు పెరుగుతుందన్నారు. ఆయన వెంట నాయకులు ఆకుల రామకృష్ణ, ముదునూరు వెంకట్ రాజు, కె.వి.సత్యనారాయణ రెడ్డి, కరుటూరు నరసింహారావు, కాయల జగన్నాథం తదితరులు ఉన్నారు.

కిమ్స్ ఆయువు భరోసాతో ఆరోగ్యదీమా

- కిమ్స్ చైతన్యరాజు సుదూర దృష్టితో ప్రయోజనం
- కొనియాడిన మంత్రి సుభాష్, ఎమ్మెల్యేలు, వక్తలు
- ఘనంగా కిమ్స్ 22వ వార్షికోత్సవం

అమలాపురం, మేజర్ న్యూస్ : పేద ప్రజల ఆరోగ్య రక్షే లక్ష్యంగా గత 22 ఏళ్లుగా అలుపెరగని కృషిచేస్తోన్న కిమ్స్ కేవీవీ సత్యనారాయణరాజు (చైతన్యరాజు) ప్రజల ఆరోగ్యంపై ఉన్న దూరదృష్టితోనే ఆయువు భరోసా స్కీమ్‌ను ప్రారంభిస్తున్నారని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కొనియాడారు. కిమ్స్ ఆసుపత్రి, వైద్యకళాశాల 22వ వార్షికోత్సవంను పురస్కరించుకుని కిమ్స్ ఆడిటోరియంలో వార్షికోత్సవ వేడుక సంస్థ ఫౌండర్ చైతన్యరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరరావుతోపాటు ముమ్మిడివరం, కొత్తపేట ఎమ్మెల్యేలు దాట్ల సుబ్బరాజు, బండారు సత్యానందరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మెట్ల రమణబాబు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు తదితరులు హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ అమలాపురం పరిసర ప్రాంత ప్రజలకే కాకుండా ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా వైద్యసేవలందించే విషయంలో కిమ్స్ సంస్థ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుందన్నారు. నిబద్ధతతో, నిత్య కృషితో కిమ్స్ ఆసుపత్రిని అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తూ ప్రజలకు వైద్యసేవలందిస్తున్నారన్నారు.కరోనా వంటి విపత్తులో కోనసీమ ప్రజలను ఆదుకున్నది కిమ్స్ఆసుపత్రి అన్నారు. కిమ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు సత్యనారాయణరాజు, కిమ్స్ ఎండీ రవికిరణ్‌వర్మ అంకిత భావంతో చేస్తున్న కృషిఅభినందనీయం అన్నారు. అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ కిమ్స్ ఛైర్మన్ చైతన్యరాజు ఒకశక్తివంతమైన వ్యక్తి అన్నారు.ఆయనలో ఒక ధీరూభాయ్ అంబానీ ఉన్నట్లు అనిపిస్తోందని అన్నారు. ఆయన ప్రారంభదశ కూడా చాలా కష్టాలతో కూడుకుని ఉంటుందన్నారు. వైద్యసంబంధిత ఆధునిక వైద్యసేవలు కిమ్స్‌కు తీసుకురావడమే లక్ష్యంగా చైతన్యరాజు చెప్పడం చాలా శుభపరిణామమే కాకుండా అమలాపురం పరిసర ప్రాంతప్రజలు అదృష్టవంతులన్నారు. కేవలం సేవ కోసమే జీవించే చైతన్యరాజు వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఎన్నో కుటుంబాలకు భరోసా కల్పిస్తుందన్నారు. తండ్రి పాత్ర ఇలా ఉంటే తనయునిగా రవికిరణ్ పాత్ర మరో ఉన్నత ఆశయం కోసం కృషిచేస్తున్నారన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ అమలాపురం నుంచి దేశమంతా విస్తరించబోతున్నారని ఎమ్మెల్యే ఆనందరావు కొనియాడారు. మెడికల్ టూరిజంకు కూడా కిమ్స్ ఆసుపత్రి వేదికగా నిలవాలని ఎమ్మెల్యే ఆనందరావు ఆకాంక్షించారు. నిత్యకృషీవలుడుగా చైతన్యరాజు నిలుస్తారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆధునిక వైద్యం అందించేందుకు కిమ్స్ ఆసుపత్రి వేదికగా నిరంత కృషీవలుడుగా నిలుస్తున్న చైతన్యరాజు ఆదిశగా మరింత కృషిచేయాలని కోరారు. ఇప్పుడు ఆయువు భరోసా పేరుతో తలపెట్టిన కార్యక్రమంలో ప్రజలందరికీ చాలా ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. కిమ్స్ అనేది ఒక ప్రయివేటు ఆసుపత్రి అయినప్పటికీ ఒక ప్రభుత్వ ఆసుపత్రిగా సేవలందిస్తోందన్నారు. రాబోయేరోజుల్లో మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ కోనసీమ ప్రజలందరికీ వైద్యపరంగా సేవలందించే సంస్థ కిమ్స్ ఆసుపత్రి నిలుస్తుందన్నారు. కరోనా వంటి విపత్కర సమయంలో ప్రజలకు ఎంతో సేవచేస్తుందన్నారు. అనంతరం ఆయువు భరోసా స్కీంకు మొట్టమొదటి సభ్యత్వం పొందిన బండారులంక ప్రాంతానికి చెందిన ఉప్పుగంటి నాగభాస్కరరావుకు మెంబర్‌షిప్ కార్డును మంత్రి సుభాష్, ఎమ్మెల్యేలు చేతులమీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, ట్రస్టు ఆసుపత్రి ఎండీ రామకృష్ణ, చెల్లుబోయిన శ్రీనివాసరావు, దెందుకూరి సత్తిబాబు రాజు, మోకా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఆయువు భరోసా లక్ష్యం ఇదే..కిమ్స్ ఆసుపత్రి 22వ వార్షికోత్సవం సందర్భంగా కిమ్స్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆయువు భరోసా కార్యక్రమం గురించి చైతన్యరాజు వివరించారు. ఇది ఒక ఆరోగ్య భరోసా కల్పించే స్కీమ్‌గా రూపకల్పన చేసినట్లు ఆయన వివరించారు. ఆరోగ్య రక్ష, ఆర్థిక సురక్షగా నిలిచే ఈ ఆయువు భరోసా కార్యక్రమం అనేది ఒక ప్రత్యేకమైన ఆరోగ్య సభ్యత్వ కార్యక్రమం అన్నారు. సుదీర్ఘ ఆరోగ్య ప్రయాణంలో అవసరమయ్యే నివారణ, చికిత్స, పునరావాస సేవలకు ఆనువైన ఖర్చులను కవర్ చేస్తుందని చైతన్యరాజు తెలిపారు. ఆవశ్యకత, ఆదర్శ, వజ్ర విభాగాలుగా అందించే ఈ ఆయువు భరోసా సేవలు కేవలం 7,599 కు రూ.5లక్షలు, 9,389 కు రూ.20 లక్షలు రూ.34,399 కు కోటి రూపాయలు వరకు ఇది వర్తిస్తుందని తెలిపారు. టెలీ కన్సల్టెంట్ నుంచి వేరేబుల్ ఎమ్మెర్జన్సీ హెల్త్‌కిట్ వరకు అనేక సేవలు అందిస్తున్నామన్నారు.

సాంకేతికత ద్వారా అనుసంధానం..ఆయువు భరోసాలో అధునాత సాంకేతికత ద్వారా ఆయువు భరోసాలో సభ్యునిగా చేరిన ప్రతీ ఒక్కరికి టెక్నాలజీ డివైజెస్ ట్రాకింగ్ సిస్టం ద్వారా వారి ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉంటుందని కిమ్స్ ఎండీ రవికిరణ్‌వర్మ తెలిపారు. ఈటెక్నాలజీ డివైజ్ కంమాండ్ సెంటర్‌తో అనుసంధానింఎ బడి ఉంటుందని తెలిపారు. బీపీ, షుగర్, ఈసీజీ, స్లీప్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలతో ట్రాక్ చేసే రింగ్‌ను జనవరి 25 నుంచి ఫిబ్రవరి 10లోను లాంచ్ చేస్తామని కిమ్స్ ఎండీ రవికిరణ్‌వర్మ వెల్లడించారు.

రూ.5.92 లక్షలు
శ్రీ మరిడమ్మ అమ్మవారి హుండీ ఆదాయం

పెద్దాపురం,మేజర్‌న్యూస్ :పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు దేవస్థాన ఛైర్మన్ చింతపల్లి బ్రహ్మజీ, ఆలయ కార్యనిర్వాహణాధికారిణి మరియు అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి, దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వి.ఫణీంద్ర కుమార్‌ల ఆధ్వర్యంలో బుధవారం హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారిణి తెలుపుతూ 119 రోజులకు గాను రూ.5,92,471/- లు ఆదాయం సమకూరినట్లు దేవస్థాన కార్యనిర్వాహణాధికారిణి తెలిపారు.ఈ కార్యక్రమంలో విఆర్వో వెంకటలక్ష్మి, పోలీస్ సిబ్బంది, ఉత్సవ కమిటి సభ్యులు, భక్తమండలి సభ్యులు వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్ కుమార్, సిబ్బంది వెంకటరమణ,గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురంలో ఈ నెల 20 నుండి సిపిఎం జిల్లా మహాసభలు

పెద్దాపురం,మేజర్‌న్యూస్: కాకినాడ జిల్లా, పెద్దాపురంలో ఈ నెల 20, 21, 22 తేదిలలో సిపిఎం కాకినాడ జిల్లా 24వ మహాసభలు నిర్వహించబడతాయని, సిపిఎం జిల్లా కన్వీనర్ రాజశేఖర్ తెలిపారు. 21వ తేదిన జరిగే బహిరంగ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం యాసలపు సూర్యారావు భవనంలో బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరణ నిర్వహించి, అనంతరం సిపిఎం మండల కన్వీనర్ డి.క్రాంతికుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాలక పార్టీలు, రాజకీయ అంశాలు తప్ప అభివృద్ధి అంశాలను విస్మరించా యన్నారు. పాలక, ప్రతిపక్ష పార్టీలు ప్రజా సమస్యలను గాలికొదిలే శాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నయే తప్ప ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయన మాట్లాడారు. సిపిఎం కన్వీనర్ క్రాంతికుమార్ మాట్లాడుతూ మహాసభలలో 20వ తేదిన యాసలపు సూర్యారావు భవనంలో ఫోటో ఎగ్జిబిషన్, కవితా గోష్ఠి, కవితా సంకలనం, ఆవిష్కరణ జరుగుతుందన్నారు. 21 మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రదర్శన మున్సిపల్ సెంటర్ నుండి ప్రారంభమవుతందని, సాయంత్రం మెయిన్‌రోడ్ ఆంజనేయస్వామి గుడి సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. 21, 22 తేదిలలో స్థానిక పాశిల వారి వీధిలోని కొప్పుల వెలమ భవనంలో ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు, సిరపురపు శ్రీనివాస్, కేదారి నాగు, తదితరులు పాల్గొన్నారు.

దివంగత నేత వినోద్ మిశ్రాకు ఘననివాళి

జగ్గంపేట, మేజర్ న్యూస్ : సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో దివంగత నేత వినోద్ మిశ్రా 26వ వర్ధంతి సభ జరిగింది. ఈ సభలో లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జున్ రావు జిల్లా కమిటీ సభ్యులు జక్కంపూడి రాజు మాట్లాడారు. భారత కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఒక తాటిపై తీసుకురావడానికి ఆయన తీవ్రంగా ప్రయత్నం చేశారని విప్లవ పార్టీని ఒక ప్రజా విప్లవ పార్టీగా తీర్చిదిద్దడంలో అమోఘమైన పాత్ర పోషించారని వారన్నారు. ఈరోజు బిజెపి అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ దేశంలో జరుగుతున్న విప్లవుద్యమాల్ని ప్రజా క్షేత్రంలో నికి తీసుకురడానికి ఆయన తీవ్రంగా కృషి చెసారు అని అన్నారు ఆ రోజు నుంచి ఈరోజు వరకు ఆయన రచనలే మార్గదర్శకంగా ఉన్నాయని ఆయన భారత దేశ ఉద్యమ దశికుడు అని వారు కొనియాడారు. ఆదానితో కుదుర్చుకున్న ఒప్పందాలను తెలుగుదేశం పార్టీ పూర్తిగా రద్దు చేసుకోవాలని దానిలో ఉన్న దోషులు పై ఎంక్వయిరీ జరిపి చర్య తీసుకోవాలని వారన్నారు ఇంకా ఈ సమావేశంలో నాగులపల్లి రమణ, రావు నాగులపల్లి అచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

బాలు విగ్రహానికి భూమి పూజ

ధవళేశ్వరం,మేజర్‌న్యూస్ : గోదావరి కల్చర్ క్లబ్ "రాక" సంస్థ సంయుక్త ఆధ్వర్యలో ధవళేశ్వరం జలవనరులశాఖ పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయం ఎదురుగా గాన గంధర్వులు పద్మవిభూషణ్ శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రమణ్యం విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు ఈరోజు భూమిపూజ జరిగింది,జలవనరులశాఖ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాసరావు, ప్రముఖ గుత్తేదారు,గాలి సుబ్బరాజు ఫౌండేషన్ అద్యక్షులు గాలి సుబ్బరాజు, ది ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ శ్రీ చల్లా శంకర్రావు, ఆద్యాత్మిక వేత్త తోటి సుబ్బారావు, శిల్పి కరుణాకర్ వడయార్, సర్కిల్ ఇనస్పెక్టర్ టి.గణేష్, వేగిశెట్టి కోదండ రామారావు తదితరులు బాలు ఛాయాచిత్రానికి పూలమాలలు వేయగా అద్యక్షులు జి.వి.రమణ, కార్యాద్యక్షులు యర్రమోతు ధర్మరాజు పూజా కార్యక్రమాలు నిర్వహించారు, తన గానామృతంతో తెలుగు వారి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడని, పదహారు బాష ల్లో ఏభై వేల పాటలు ఆలపించిన ఏకైక గాయకునిగా చరిత్రకెక్కారని, కేవలం పాటలే కాకుండా సినీ నేపథ్య సంగీతం, నిర్మాతగా, మాత్రు భాషాభిమాని గా,పాడుతూ తీయగా ద్వారా వందలాది గాయకులను పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం అని వక్తలు కొనియాడారు, గోదావరి కల్చరల్ అసోసియేషన్ సభ్యులు గ్రంధి జగన్నాథం, తిరుమల క్రిష్ణ మోహన్, పుసులూరి శేషుకుమార్, ముడెడ్ల రమేష్, గాదిరాజు రామరాజు, సావాడ శ్రీనివాసు రెడ్డి, ఎమ్.ఏడుకొండలు, నాగభూషణం, ఎన్జీవో అధ్యక్షుడు బొబ్బిలి శ్రీనివాసరావు, కె.లక్ష్మన్, డిఏఓ అందే కోటేశ్వరరావు, ఆర్యాపురం బ్యాంక్ వైఎస్ చైర్మన్ పోలాకి పరమేష్, పిల్లి శ్యామ్ కుమార్, యనుముల రంగారావు, పడాల శ్రీనివాస్, సూరంపూడి శ్రీహరి, జలవనరుల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగం, ఇంధన సంరక్షణలో సిల్వర్ అవార్డు పొందిన రవళి స్పిన్నర్స్

పెరవలి, మేజర్ న్యూస్ : విద్యుత్ వినియోగంలో ఇంధన సంరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్నదుకు "రవళి స్పిన్నర్స్ " సంస్థకు టెక్సటైల్ విభాగంలో సిల్వర్ అవార్డు ను డిసెంబర్ 18వ తేదీ బుధవారం ప్రభుత్వ ఇంధన సంరక్షణ మిషన్ ప్రకటించింది. తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలో ఉన్న రవళి స్పిన్నర్స్‌కు సంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తిని రూఫ్ టాప్ సోలార్, విండ్ మిల్స్ ద్వారా తయారుచేసి, ప్రభత్వ విద్యుత్తు ను తక్కువ గావినియోగించుకోవడం మూలంగా రాష్ట్ర ప్రభుత్వం ఈఅవార్డును ప్రకటించింది అని సంస్థ జనరల్ మేనేజర్ ఈశ్వరన్ తెలిపారు. ఈనెల 20 వ తేదీన విజయవాడలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు ను సంస్థ డైరెక్టర్ మరియు వైస్ చైర్మెన్ వంక రవళి, రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి ద్వారా తీసుకోనున్నారని ఈశ్వరన్ తెలియచేసారు. రవళి స్పిన్నర్స్ సంస్థ 2005లో తూర్పు గోదావరి జిల్లా ఖండవల్లి గ్రామంలో ప్రముఖ పారిశ్రామికవేత్త వంక రవీంద్ర నాథ్ ఆధ్వర్యంలో స్థాపించబడింది. ఈ కర్మాగారానికి ప్రధాన వ్యయం కరంటు కావడం మూలంగా, సంప్రదాయేతర వనరుల ద్వారా కరంటు ఉత్పత్తి చేస్తే రాష్ట్రానికి కరంటు అదా అవుతుంది అని , సంస్థలలోని షెడ్ కప్పుల పై సోలార్ పలకలను అమర్చి మూడు మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి చేశారు. అనంతపురం జిల్లాలో రెండు పవన విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసారు. ఈ విధంగా ప్రభుత్వం విద్యుత్ ను పొదుపు చేసినందుకు ఈ అవార్డును ప్రకటించారు.తాము పని చేసే రవళి స్పిన్నర్స్ సంస్థ ఈ అవార్డును గెలుచుకోవడం పట్ల సంస్థ ఉద్యోగులు కార్మికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

పెరవలి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా బూరుగుపల్లి శ్రీనివాస్

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి తహసీల్దార్ కార్యాలయం వద్ద డిసెంబర్ 17వ తేదీ మంగళవారం ఎన్నికల అధికారి ఆర్డీవో సుస్మిత మరియు పెరవలి తాసిల్దార్ అచ్యుత కుమారి అధ్యక్షతన జరిగిన పెరవలి డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నికలలో చైర్మన్‌గా బూరుగుపల్లి శ్రీనివాసరావు మరియు వైస్ చైర్మన్‌గా నల్ల భాస్కరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పెరవలి, ఉండ్రాజవరం, నిడదవోలు నియోజకవర్గం చెందిన కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై విజేతలను పూలమాలలు,సాలువాలతో సత్కరించారు.

ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ బూరుగుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రైతులను, రైతు సమస్యలను పట్టించుకోకుండా మొద్దు నిద్ర పోయిందని అన్నారు. దాని పలితమే గడిచిన ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వంఅన్నారు.త్వరలో పంట బోదెలను, పుంత వర్యులు కందుల దుర్గేష్, మాజీ శాసన సభ్యులు బూరుగుపల్లి శేషారావు ల అన్నారు. పెరవలి డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ గా ఎన్నికైన బూరుగుపల్లి శ్రీను ని పెరవలి మండల జనసేన అధ్యక్షులు పెప్పర రవికుమార్ తెదేపా అధ్యక్షులు అధికాల కృష్ణమ్మ కూటమి నాయకులు సలాది కృష్ణమూర్తి, వాకలపూడి వీర్రాజు, నందిప చక్రవర్తి, సంగీత నాగు,బొడ్డు రామాంజనేయులు, నల్లా సురేంద్ర, వేంద్ర వెంకట రామూర్తి, నాగిరెడ్డి నాగేశ్వరావు, మానికిరెడ్డి మురళి కృష్ణ, వీరవల్లి శ్రీను,చిట్టూరి శేషగిరి, మధు,మారిశెట్టి రాంబాబు,రేలంగి రాజేష్, నలాకుల శ్రీను,అడ్డగర్ల సత్తిబాబు తదితరులు అభినందనలు తెలిపారు.

యువతా...జర జాగ్రత్త !

- రైలు పట్టాలపై సెల్ఫీ మోజులో యువత
- హెచ్చరించినా పట్టించుకోని వైనం
- మైనర్లే... డ్రైవర్లుగా మారి వాహనాలపై రయ్ రయ్
- విద్యార్థి దశ నుండే గ్రూపులు కట్టి పాఠశాలల ఎదుట గ్రూప్ వార్

పిఠాపురం, మేజర్ న్యూస్ : యువతా... జర జాగ్రత్త ! అంటూ పెద్దలు తరచూ హితబోధ చేస్తున్నా... నేటి తరం యువత అసలు పట్టించుకోవడం లేదు. కారణం అంతా మాకు తెలుసులే అనే భావన కావచ్చు (లేదా) మేము యువతరం మాకేమీ కాదులే అన్న మితిమీరిన విశ్వాసం కావచ్చు. వారి మీద వారికి నమ్మకం ఉండడంలో తప్పులేదు. కానీ ఆ నమ్మకం విశ్వాసం హద్దులు దాటి అతివిశ్వాసంగా మారి ప్రమాదాలను కొని తెచ్చిపెడుతుంది అనడంలో సందేహం లేదు. ఇక్కడ పైన కనిపిస్తున్న చిత్రం కొద్దిరోజుల క్రితం పిఠాపురం చిత్రాడ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద... దగ్గరలో గల కళాశాలలకు చెందిన కొంతమంది విద్యార్థులు రైలు పట్టాలపై సెల్ఫీలు దిగుతూ "సూర్య" పత్రిక ప్రతినిధి కెమెరాకు చిక్కిన దృశ్యం. ప్రమాదమని హెచ్చరించినా అక్కడ సెల్ఫీలు దిగుతున్న యువత కనీసం పట్టించుకోకపోవడం ఆవేదన కలిగించే అంశం. ఇది ఉదాహరణ మాత్రమే. ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి దృశ్యాలు కోకొల్లలు. మైనర్లే డ్రైవర్లు గా మారి చిత్ర విచిత్రమైన అధునాతన ద్విచక్ర వాహనాలపై రై రై మంటూ... దూసుకుపోతున్న దృశ్యాలు మనకు అనునిత్యం కనిపిస్తూనే ఉన్నాయి.

పిల్లలను ప్రేమగా చూసుకుని అడిగినవి కొనివ్వడంలో తప్పులేదు. కానీ ఆ బహుమతి కాస్త బైక్ మరియు అంతకు మించినది అయితే ప్రమాదాలను కొని తెచ్చుకోవడమేనన్న మాట వాస్తవం. ప్రస్తుతం కొన్ని పాఠశాలల ఎదుట కనిపిస్తున్న దృశ్యాలు మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. పాఠశాల దశ నుండే విద్యార్థులు గ్రూపులుగా విడిపోయి గ్యాంగ్ వార్ లను తలపించేలా కొట్లాటలకు దిగడం ఆవేదన కలిగించే అంశం. మరి కొంతమంది విద్యార్థి దశనుండే మత్తుకు అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అన్నది విశ్లేషకుల మాట. విద్యార్థులకు సర్ది చెప్పాల్సింది పోయి... బాయ్, అన్న, డాన్ పేర్లతో విద్యార్థుల మధ్య చొరబడి సెటిల్మెంట్లు చేసి పబ్బం గడుపుకోవడం ఆశ్చర్యపరిచే అంశం. మారుతున్న కాలానికి అనుగుణంగా అప్డేట్ కావడంలో తప్పులేదు. కానీ అదికాస్తా శృతి మించితే లేనిపోని అనర్థాలకు దారితీస్తుంది అన్నది గ్రహించాలంటున్నారు పెద్దలు. పాఠశాల దశ నుంచే విద్యార్థులకు ఇలాంటి వాటిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ దిశగా ఆయా... కళాశాలలు, పాఠశాలల ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మున్సిపల్ మంత్రి పి.నారాయణకి వినతిపత్రం

పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ : రాష్ట్ర పట్టణాభివబుద్ది మున్సిపల్ శాఖా మంత్రి పి.నారాయణకు బుధవారం పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబు,మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే స్వగృహం నందు పెద్దాపురం మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ వర్కర్స్ మాట్లాడుతూ టెక్నికల్, నాన్ టెక్నికల్‌కు న్యాయం చేయాలని, 15 సం.లు పైబడిన వారిని క్రమబద్ధీకరించాలని వంటి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రంను మంత్రి నారాయణకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఔసోర్సింగ్ ఉద్యోగులు సుంకర నాగేశ్వరరావు, రమణ, వాకాడ భాస్కర్, ప్రశాంత్, ఆకుల రామకృష్ణ; సోని, సత్తిరాజు, శివకోటి సాయి, గుడిసి నాగేశ్వరరావు, పలువురు ఔట్ సోర్సింగ్ ఇంజనీరింగ్ వర్కర్స్ తదితరులు ఉన్నారు.

తుని పురపాలక సంఘం

ఆర్.ఒ.సి. నెం: 388/2017/ఇ1 తేది. 18.12.2024

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

తుని పురపాలక సంఘము నందు సాధారణ నిధుల నుండి 10 పనులు చేపట్టి పూర్తి చేయుటకు 'ఇ' ప్రొక్యూర్‌మెంటు ప్లాట్‌ఫారంపై టెండరు ఆహ్వానించడమైనది.

సదరు టెండరుకు సంబంధించిన ఇతర వివరములు ది.19-12-2024 ఉదయం గం.11.00 నుండి www.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.

సంప్రదించవలసిన చిరునామా : కమిషనరు, తుని మున్సిపాలిటీ.

ఫోన్ నెం : 9849905806, 9849919375, 08854-253506

e-mail : tunimunicipality@gmail.com

సం/- ఎ.వెంకటరావు,
కమిషనరు,
తుని పురపాలక సంఘం

మండలంలో నేటినుండి పీసా గ్రామ సభలు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం మండలం 19 గ్రామ పంచాయతీ పరిధిలోని 91 గ్రామాలకు సంబంధించి 49 పీసా గ్రామ సభలు ఈ నెల 19వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరుగుతాయని ఎంపీడీవో సుండం శ్రీనివాసు దొర బుధవారం తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీసా గ్రామ సభకు హాజరయ్యే వ్యక్తులు ఆయా గ్రామాల్లో ఓటరై ఉండాలని సూచించారు. 1/3 వంతు గ్రామ ఓటర్లు హాజరైతే కోరం వస్తుందని, వచ్చిన ఓటర్లలో 50శాతం షెడ్యూల్ తెగల ఓటర్లు ఉండాలన్నారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదేశాలు మేరకు ఉపాధ్యక్షులు, సెక్రటరీ పదవులు ఎన్నికలు గ్రామ సభ నిర్వహించుటకు డిప్యూటీ తహసీల్దార్ ఆపై స్థాయి అధికారులను నియమించారన్నారు. ఆయా గ్రామ పంచాయితీ సర్పంచ్ లు పీసా గ్రామ సభలకు అధ్యక్షులుగా ఉంటారన్నారు. ఈ ఎన్నిక చేతులు ఎత్తి ఎన్నుకోబడుతారని, ముందుగా ఉపాధ్యక్షులు పదవి తదుపరి సెక్రటరీ పదవులు ఎన్నుకోవడం జరుగుతుందన్నారు.

సుపరిపాలనతో గ్రామాల్లో అభివృద్ధి సాధ్యం - ఎంపిడిఓ

అల్లవరం, మేజర్ న్యూస్ : స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలులో 9 థీమ్స్ పై సర్పంచులు, సెక్రటరీలు, మండల స్థాయి అధికారులు, సచివాలయం సిబ్బందికి రెండవరోజు శిక్షణా కార్యక్రమం కోర్సు డైరెక్టర్ & ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ నిర్వహించారు. గ్రామాల్లో ప్రజల అవసరాల మేరకు త్రాగునీటి లభ్యత, రోడ్లు, డ్రెయిన్లు సదుపాయాలు, శిశు మరణాలు, ప్రసూతి మరణాలు లేకుండా చర్యలు, పిల్లలు అందరికీ పౌష్టిక ఆహారం, మహిళలకు భద్రత వంటి అంశాల పై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఈఓ ఆర్డీ యు.నాగేంద్ర, ఏఈ ఫకీర్, సర్పంచులు, సెక్రటరీలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ చైర్మెన్ అల్లాడ స్వామినాయుడు ప్రమాణ స్వీకరం

అమలాపురం,మేజర్న్యూస్ : జిల్లా కేంద్రం మరియు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలోని అభివృద్ధి అంశాలపై ప్రతిపాదనలు క్రోడీకరించి సమర్పించిన ఎడల ప్రణాళికా బద్ధంగా నా వంతు సహకారం అందిస్తానని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్, పశు వర్ధక, డైరీ డెవలప్మెంట్, మత్స్యశాఖల మంత్రి కె.అచ్చెన్ననాయుడు తెలిపారు. బుధవారం స్థానిక మెట్ల రామలక్ష్మి కళ్యాణ వేదిక నందు అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధ్యక్షులుగా అల్లాడ స్వామినాయుడు పదవీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పాల్గొని మాట్లాడుతూ అముడా అధ్యక్షులుగా రాజకీయంగా 42 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన వ్యక్తిని ఎంపిక చేస్తూ ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని, పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలను గుర్తించి ప్రభుత్వం నామినేటెడ్ పదవులను కేటాయించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలలో రోడ్ల అభివృద్ధికి కార్లపై ప్రయాణించేవారు హర్షించే విధంగా పిపిటి మాదిరిగా టోల్ ఫీజు వసూలు చేసేందుకు కార్యాచరణ ప్రాజెక్టు రూపొందించేందుకు యోచన చేస్తున్నారని, ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు, ఆటోలు, వంటివాటిపై టోల్ ఫీజు ఉండదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో పరి శ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా కల్పించిన పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఎక్కువగా అందించే విధంగా నూతన ఓరవడికి నాంది పలికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టి రానున్న ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాల కల్పన ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇన్ఫార్జి మంత్రిగా ఏడు నియోజకవర్గాల అభి వృద్ధికి ప్రణాళికా బద్ధంగా తమ వంతు సహకారం అందిస్తానని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాస్ మాట్లా డుతూ కీలకమైన బాధ్య తలతో మరింతగా శ్రమించి అమలాపురం జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేయాలని స్వామినాయుడును కోరారు. అమలాపురం అభివృద్ధి విషయంలో కీలకమైన నిర్ణయాలు తీసుకుంటూ భూఆక్రమణలు వంటి ప్రధాన

సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ అల్లాడ స్వామినాయుడు మంచి కార్యకర్తగా మెట్ల సత్యనారాయణరావు వద్ద పనిచేశారని, ఏనాడు ఏ పదవిని ఆశించలేదని, ప్రస్తుతం గురుతరమైన పట్టణాభివృద్ధి బాధ్యతను ఆయన సేవలకు సమర్థతకు గుర్తింపుగా ఇవ్వడం జరిగిందని, ఆ పదవికి వన్నె తేవాలని ఆయన ఆకాంక్షించారు. పార్టీలో నమ్మినవారికి బ్రహ్మాండమైన భవిష్యత్తు ఉంట ందని నమ్ముకున్న వారికి తప్ప నిసరిగా అవకాశాలు దక్కుతాయని ఆయన స్పష్టం చేశారు. సభకు అధ్యక్షత వహించిన స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ అమలాపురం ప్రాంత అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ ప్రకారం రూ.65 కోట్లు నిధులు రోడ్ల విస్తరణ కొరకు అవసరం ఉన్నదని, 7 వంతెనలు నిర్మాణం కొరకు మరో రూ.20 కోట్లు ఖర్చు అవుతుందని, తదనుగుణంగా పట్టణంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించగలమని మంత్రికి విన్నవించారు. రైతాంగ ఇక్కట్లు దృష్ట్యా ఏడు నియోజకవర్గాల పరిధిలో గోదావరి డెల్టా ఆధునీకరణ జరగాల్సి ఉందని మంత్రి దృష్టికి తెచ్చారు. అమలాపురం కోనసీమ ప్రాంతం పర్యాటకం టెంపుల్ టూరిజం పరంగా అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని, ఆ దిశగా ప్రభుత్వం పర్యా టకరంగా అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. ఓడలరేవు, ఎస్.యానం ప్రాంతాలు ఆహ్లాదకరంగా ఉండి జాతీయస్థాయి క్రీడా పోటీలకు వేదికగా నిలుస్తున్నాయన్నారు. కోనసీమ ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు తక్కువని స్థానికంగా ఉన్న చమురు నిక్షేపాలు వెలికితీస్తున్న కంపెనీలలో కాంట్రాక్టు ఉద్యోగాలు స్థానికులకు ఇప్పించే దిశగా కృషి చేయాలని సూచించారు.

కొబ్బరి ఆధారిత పరిశ్రమలు నెలకొల్పుతూ జీవనోపాదులు మెరుగుపరచాలని సూచించారు. ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ కోనసీమ ప్రాంతంలో డెల్టా ఆధునీకరణ చేపట్టాలని మంత్రిని కోరారు. మాజీ శాసనసభ్యులు వేమ మాట్లాడుతూ అంకుటిత దీక్షతో అంకితభావంతో కోనసీమ ప్రాంత అభివృద్ధికి పట్టం కట్టాలని అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడుకు సూచించారు. కొత్తపేట శాసనసభ్యులు బి.సత్యానందరావు మాట్లాడు తూ పట్టణ మరియు గ్రామీణ ప్రాంత అభివృద్ధికి ఆదర్శవంతమైన ప్రణాళికలు రచించి అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు. ఎకో, దేవాలయ టూరిజం తీర ప్రాంత రిసార్టు నెలకొల్పడం ద్వారా పర్యాటక కేంద్రంగా జిల్లాను తీర్చిదిద్దేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడుతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు, పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, మెట్ల రమణబాబు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య యూనివర్సిటీ ప్రొఫెసర్ టి. సుధారాణికి డాక్టరేట్

గండేపల్లి, మేజర్ న్యూస్ : సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్న తిరు కోటి సుధారాణి కి జె.ఎన్. టి. యు కాకినాడ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ని ప్రధానం చేసింది అని యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా.యం. శ్రీనివాస రెడ్డి తెలిపారు."మెషిన్ లెర్నింగ్ బేస్డ్ మెథడ్స్ ఫర్ ప్రోటీన్ సీక్వెన్స్ క్లాసిఫికేషన్ అండ్ స్ట్రక్చర్ ప్రిడిక్షన్"లో సమర్పించిన తీసిస్ కి గాను జె.ఎన్.టి.యు. కే కాకినాడ నుండి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డా. నల్లమిల్లి శేషారెడ్డి, ప్రో.ఛాన్సలర్ డా.నల్లమిల్లి సతీష్ రెడ్డి, అభినందనలు తెలియజేస్తు గత దశాబ్దన్నర కాలంగా ఆదిత్య సంస్థల్లో విశేష సేవలందిస్తున్న డా.సుధారాణి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. డిప్యూటీ ప్రో. ఛాన్సి లర్ డా.ఎం .శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సిలర్ డా.ఎం బి.శ్రీనివాస్, రిజిస్ట్రార్ డా.జి. సురేష్,ప్రో వైస్ ఛాన్సిలర్ అకడమిక్స్ డా.ఎస్.ం మాశ్రీ, విభాగాధిపతి డా.కే.స్వరూప, వివిధ విభాగాల డీన్‌లు విభాగాధిపతులు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

జె.ఎన్.టి.యు.కె బాస్కెట్ బాల్ విమెన్ విభాగంలో ఆదిత్య విద్యార్థుల ఎంపిక

గండేపల్లి,మేజర్న్యూస్ : సూరంపాలెంలో ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థులు జె.ఎన్.టి.యు.కెబాస్కెట్ బాల్ విమెన్ టీంకు ఎంపిక అయినట్లు యూనివర్సిటీ సంబంధిత అధికారులు నుంచి ఉత్తర్వులు అందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆదిరెడ్డి రమేష్ తెలిపారు.ది . 20 -12 -2024 నుండి ది. 24 -12 - 2024 వరకు మహాత్మా గాంధీ యూనివర్సిటీ, కొట్టయ్యం నందు నిర్వహించు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో పాల్గొను జెఎన్టియుకె బాస్కెట్ బాల్ విమెన్ టీంకు ఆదిత్య విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమని డా ఆదిరెడ్డి రమేష్ అన్నారు. మంచి ప్రదర్శన కనబరిచిన విజేతగా టీం నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్య సంస్థల వైస్ చైర్మన్ డా.ఎన్. సతీష్ రెడ్డి, జె.ఎన్.టి.యు.కె జట్టుకు ఎంపిక కాబడిన పి. మాధవి మరియు బి. విజయ దుర్గ ను అభినందిస్తూ చెరో 500 0 /- రూపాయల నగదును అందించి టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి విజేతలుగా నిలవాలని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీన్స్, అన్ని విభాగాల అధిపతులు మరియు ఫీజికల్ డైరెక్టర్స్ పాల్గొన్నారు.

దేవీ ఫిషరీస్‌లో సైబర్ మోసాలపై అవగాహనా కార్యక్రమం

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేటలో ఉన్న దేవి ఫిషరీస్ యూనిట్‌లో పనిసేసే తెలుగు మహిళ లు మరియు ఒరియా భాష యువతి లకు వివిధ రకాల సైబర్ క్రైమ్ నేరాలు, మోసాల గురించి మరియు మహిళా రక్షక్ అవేర్నెస్ గురించి, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మత్తు పదార్థాలు, పానీయాలకు బానిస కాకుండా యువతను కాపాడాలి అని వివరిం 2చి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎస్సై రఘు నందన్ రావు , గండేపల్లి ఎస్సై శివ నాగబాబు , దేవి ఫిషరీస్ వారు ఆకాశ్ ,సురేష్, కిరణ్ రెడ్డి గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో షర్మిళ మేడం తెలుగును వారికి ఒరియా భాషలోకి తర్జుమా సేసి చెప్పటం జరిగింది. ఒరియా మహిళలు అభద్రతా భావానికిలోను కావాల్సిన అవసరం లేదని వారికి పోలీసు సోదరులు, మహిళా పోలీసులు రక్షణగా ఉన్నామని స్పష్టం చేయ డం జరిగింది. అలాగే ఎటువంటి వేధింపులు వున్న పోలీసుల సహకారంకోసం100, 9440796529 నంబర్స్ ఇచ్చి సమాచారం ఇవ్వ వచ్చు అని తెలియ చేయడం జరిగింది. వివిధ సైబర్ నేరాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించడం జరిగింది.

విద్యుత్ పొదుపుగా వాడుకోవాలి

ఆత్రేయపురం,మేజర్న్యూస్ : ప్రతిఒక్కరు విద్యుత్ పొదుపుగా వాడుకోవాలని ట్రాన్స్కో ఏఇ టి.అశోక్ సూచించారు. బుధవారం మహాత్మా గాంధీ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన విద్యుత్ ఏ విధంగా ఆదా చేయాలో వివరిస్తూ విద్యార్థులకు ఎస్సే రైటింగ్ మరియు డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఒక యూనిట్ ఆదా చేస్తే దేశంలో 135 కోట్ల యూనిట్స్ విద్యుత్తు పొదుపు అవుతుందన్నారు.

ప్రతి ఒక్కరూ విద్యుత్ పొదుపుపై దృష్టి పెట్టాలని కోరారు. అలాగే విద్యార్థులకు విద్యుత్ పొదుపు అవగాహన కార్యక్రమంలో పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సెక్రెటరీ పి.ఎస్.రాజు, ఉపాధ్యాయులు రవిరాజు, మండల విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండలంలోని గ్రామాల అభివృద్ధికి గ్రామస్థాయి అధికారులు సర్పంచులు సమన్వయంతో వ్యవహరించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీవో వెంకట్రామన్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సుస్థిర గ్రామాభివృద్ధిపై సర్పంచులు, గ్రామ కార్యదర్శులతో జరిగిన రెండవ రోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారులు, ఉద్యోగస్తులు, ప్రజా ప్రతినిధులు అవగాహనతో మంచి పరిపాలన, అభివృద్ధి పనులు చేయుటకు ఎంతో ఉపయోగ పడుతుందని ఉద్దేశంతో ఇటువంటి శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని, నీటి సమృద్ధి కలిగిన గ్రామం పరిశుభ్రమైన మరియు హిరిత గ్రామం, స్వయం సమృద్ధితో మౌళిక సదుపాయాలు, సామాజిక న్యాయం మరియు సామాజిక భాద్యత కలిగిన గ్రామం, సుపరిపాలన కలిగిన గ్రామం, మహిళా స్నేహపూర్వక గ్రామం మొదలైన అంశాలపై శిక్షణా కార్యక్రమము నిర్వహించడమైనదని తెలిపారు. సూపర్నెంట్ రామ స్వరూప్, ఈవోపీఆర్డి చంద్రశేఖర్, కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

రెండు కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్న మంత్రి సుభాష్

రామచంద్రపురం,మేజర్న్యూస్ : రామచంద్రపురం నియోజవర్గంలో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న రెండు కుటుంబాలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.35 వేలు ఆర్థిక సహాయం అందించి మరోసారి మానవత్వం చాటుకున్నారు. రామచంద్రపురం నియోజవర్గంలోని కాపవరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వనుం లక్ష్మి కుటుంబానికి ఆసరాగా రూ.15 వేలు రూపాయలు ఆమె భర్త వనుం నాగేశ్వరావుకు అందజేశారు. అలాగే ఇటీవల కాలంలో రామచంద్రపురం నియోజవర్గంలోని కాజులూరు మండలం ఉప్పుమిల్లి గ్రామంలో పిడుగు పడి మృతి చెందిన నంది కోళ్ల వీరస్వామి భార్యకు రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించారు.

భర్తను కోల్పోయి ఇద్దరు పిల్లలతో ఉన్న కుటుంబానికి, ఆర్థిక పరిస్థితులతో సతమతమవుతూ అనారోగ్యం బారిన మంచాన పడిన కుటుంబానికి తన వంతు సాయంగా ఆర్థిక సహాయం అందించడం జరిగిందని మంత్రి సుభాష్ తెలిపారు. కష్టకాలంలో ఉన్న అభాగ్యులను, దీనులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి మానవత్వం అని అన్నారు. ఆర్థిక సహాయంతో పాటు, మనోధైర్యంగా ఉండాలని ఓదార్పు చెప్పారు. ఒక ప్రక్క ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలకు ఆర్థిక సహాయం అందిస్తూనే, వ్యక్తిగతంగా కూడా ఆర్థిక సహాయం అందించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వికలాంగులు, వితంతువులు, నిరుపేదల పట్ల మంత్రి సుభాష్ స్పందించే తీరు పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ వెంట కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో సిపిఆర్‌పై అవగాహన మరియు శిక్షణ

– సిపిఆర్ పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహనకలిగి ఉండాలి : డా అడ్డాల

కాకినాడ,మేజర్న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం, ఐ డి ఎ సంయుక్త ఆధ్వర్యంలో సి పి ఆర్ పై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో సి పి ఆర్ పట్ల అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యనిపుణులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ గుండె పోటు కారణంగా సంవత్స రంలో దాదాపు 5.8 కోట్ల మంది మరణిస్తున్నారని గుండె పోటు సమయంలో, రోగికి ఆకస్మిక రక్త ప్రసరణ, శ్వాసను పునరుద్ధరించడానికి అత్యవసర ప్రక్రియ అయిన హృదయ శ్వాసకోశ పునరుజ్జీవనం (సిపిఆర్) పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్డియోపల్మోనరీ రిసిసిటేషన్ (సీపీఆర్) అనగా వ్యక్తి యొక్క గుండె కొట్టుకోవడం స్తంభించినప్పుడు లేదా ఊపిరితిత్తులు శ్వాస తీసుకోలేని స్థితిలో ఉన్ననప్పుడు వెంటనే ఆ చర్యల పునరుద్ధరణకు చేయు అత్యవసర ప్రక్రియ అని విద్యార్థులకు తెలిపారు. గుండె పోటు సంభవించినప్పుడు ప్రాణాలను కాపాడటానికి ఇది చాలా కీలకమైన, ప్రాథమిక విధానం అని అన్నారు. సిపిఆర్ చేసే విధానాన్ని విద్యార్థులకు తెలిపి, వారితో సిపిఆర్ చేపించి శిక్షణ ఇచ్చారు. ఈ విధానం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గుండె వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలను, ఆహార పలవాటులను వివరించారు. అనంతరం ముఖ్య అతిధిని వైస్ ప్రిన్సిపల్ సి సత్యనారాయణ దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు , గౌరీ ప్రియ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలలో ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో (స్వయం ప్రతిపత్తి) కాకినాడ ట్రాఫిక్ పోలీస్ వారిచే ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహనకార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాలలో ట్రాఫిక్ నియమిబంధనలు, రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదిత్య స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ షాహిద్దీన్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమనిబంధనలను అనుసరించి వాహనాన్ని నడపాలని అన్నారు. మనం చేసే పొరపాటు వలన మన కుటుంబంతోపాటు, ఇతరులు కూడా ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందని కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. టూ టౌన్ ట్రాఫిక్ సిఐ డి రామారావు మాట్లాడుతూ మానవుడు సంఘజీవి అని సమాజంలో బ్రతకడం నేర్చుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు తెలుసుకోవడం సామాజిక బాధ్యత అని తెలిపారు. కొందరు జాగ్రత్త వలన పూడ్చలేని నష్టం జరుగుతుందని తెలిపి తగు జాగ్రత్తలు తీసుకోమని అన్నారు. వన్ టౌన్ ట్రాఫిక్ సిఐ ఎన్ రమేష్ మాట్లాడుతూ ట్రాఫిక్ పై అవగాహన అనేది అభివృద్ధి చెందుతున్న దేశానికి సూచిక అని అన్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న మోసాలు, హెల్మెట్ ఆవశ్యకత, రేస్ డ్రైవింగ్ వల్ల జరుగుతున్న అనర్థాలను వివరించి, విద్యార్థులకు సంబంధిత వీడియోల ద్వారా మరింత అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై వెంకటరత్నం , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తేజేశ్వరరావు , ట్రాఫిక్ పోలీసులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

బాలు విగ్రహానికి భూమి పూజ

ధవళేశ్వరం, మేజర్ న్యూస్ : గోదావరి కల్చర్ క్లబ్ "రాక" సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ధవళేశ్వరం జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయం ఎదురుగా గాన గంధర్వులు పద్మవిభూషణ్ శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రమణ్యం విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు ఈరోజు భూమిపూజ జరిగింది, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాసరావు, ప్రముఖ గుత్తేదారు, గాలి సుబ్బరాజు ఫౌండేషన్ అధ్యక్షులు గాలి సుబ్బరాజు, ది ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ శ్రీ చల్లా శంకర్రావు, ఆధ్యాత్మిక వేత్త తోటి సుబ్బారావు, శిల్పి కరుణాకర్ వడయార్, సర్కిల్ ఇనస్పెక్టర్ టి.గణేష్, వేగిశెట్టి కోదండ రామారావు తదితరులు బాలు ఛాయాచిత్రానికి పూలమాలలు వేయగా అధ్యక్షులు జి.వి.రమణ, కార్యాధ్యక్షులు యర్రమోతు ధర్మరాజు పూజా కార్యక్రమాలు నిర్వహించారు, తన గానామృతంతో తెలుగు వారి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడని, పదహారు బాష ల్లో ఏభై వేల పాటలు ఆలపించిన ఏకైక గాయకునిగా చరిత్రకెక్కారని, కేవలం పాటలే కాకుండా సినీ నేపథ్య సంగీతం, నిర్మాతగా, మాత్రు భాషాభిమాని గా,పాడుతూ తీయగా ద్వారా వందలాది గాయకులను పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం అని వక్తలు కొనియాడారు, గోదావరి కల్చరల్ అసోసియేషన్ సభ్యులు గ్రంధి జగన్నాథం, తిరుమల క్రిష్ణ మోహన్, పుసులూరి శేషుకుమార్, ముడెడ్ల రమేష్, గాదిరాజు రామరాజు, సావాడ శ్రీనివాసరెడ్డి, ఎమ్.ఏడుకొండలు, నాగభూషణం, ఎన్జీవో అధ్యక్షుడు బొబ్బిలి శ్రీనివాసరావు, కె.లక్ష్మన్, డిఏఓ అందే కోటేశ్వరరావు, ఆర్యాపురం బ్యాంక్ వైఎస్ చైర్మన్ పోలాకి పరమేష్, పిల్లి శ్యామ్ కుమార్, యనుముల రంగారావు, పడాల శ్రీనివాస్, సూరంపూడి శ్రీహరి, జలవనరుల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

భాజపా బూత్ అధ్యక్షులు ఎంపిక..

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఏలేశ్వరం నగర పంచాయితీ పరిధిలో 22 వార్డ్ లకు గాను బూత్ అధ్యక్షుల నియామకం జరిగింది. బుధవారం చేపట్టిన ఈ కార్యక్రమం ప్రత్తిపాడు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు పైల సుభాష్ చంద్రబోస్ సారధ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 21వ బూత్ అధ్యక్షులుగా గంట శివ – అప్పనపాలె